క్లుప్తంగా

పొగాకు రైతులకు మంచి ధర ఇవ్వాలి

నాదెండ్ల: మార్క్‌ఫెడ్ పొగాకు కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇవ్వటం లేదని, నాణ్యత పేరిట తిరస్కరిస్తూ అన్యాయం చేస్తున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట నూతన మార్కెట్‌యార్డులో మార్క్‌ఫెడ్ పొగాకు కొనుగోలు కేంద్రంలో తమకు ఎదురౌతున్న ఇబ్బందులను రైతులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ఆయన మార్కెట్ యార్డుకు వెళ్ళి పొగాకు కొనుగోళ్ళ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును తెలుపుకున్నారు. యార్డుకు తరలించిన పొగాకును వెంటనే కొనుగోలు చేయకుండా, గుల్ల, తేమ శాతం పేరిట తిరస్కరిస్తున్నారని వాపోయారు. మార్క్‌ఫెడ్ నిర్ణయించిన ధరలను వేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మార్క్‌ఫెడ్ రాష్ట్ర కమీషనర్ ఢిల్లీరావుతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పొగాకు సాగు చేశారన్నారు.

రక్తదానం చేయడం అలవరుచుకోవాలి



శావల్యాపురం: మానవ జీవితంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేయటం అలవరుచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నరసరావుపేట రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు పేరిసోముల నాసరయ్య, ఆర్ఐ చంద్రబాబు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

రేబిస్ టీకా పంపిణీ నేడు

శావల్యాపురం: ప్రపంచ జోనోసిస్ దినోత్సవం సందర్భంగా పశుసంవర్థక శాఖ వారి సారథ్యంలో పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకా వేస్తున్నట్లు పశువైద్యాధికారి పాలపర్తి గణేష్ కుమార్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామపంచాయతీలు ఉండగా శావల్యాపురం, వేల్పూరు, కారుమంచి గ్రామాల్లోని పశువైద్యశాలలో యాంటీ రేబిస్ టీకాను పశు వైద్యాధికారుల పర్యవేక్షణలో చేస్తామన్నారు.

కల్యాణమే... వైభోగమే..



వినుకొండ: స్థానిక కొండమెట్లవద్దనున్న పురాతన లక్ష్మీ నరశింహస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణోత్సవం కన్నులపండుగలా నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు, భక్తులు స్వామివారి కల్యాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పీటలమీద కూర్చున్న దంపతుల చేత పురోహితులు కల్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాల్యాద్రి, బద్దిక వెంకట నరశింహారావు, కాకుమాను రామారావులతోపాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పీర్ల చావిళ్లలో మొహర్రమ్ శోభ

యడ్లపాడు: యడ్లపాడు మండలంలోని కొండవీడు కోట, బోయపాలెం, కారుచోల, తిమ్మాపురం గ్రామాల్లో మొహర్రమ్ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మొహర్రమ్ 9వ రోజు కార్యక్రమాలను ముస్లిం సోదరులు శనివారం అత్యంత నిష్టగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని చావిళ్లలో పీర్లకు భాషికాలు కట్టి అందంగా అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మొహరం మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలను కూడా ముస్లింలు శనివారం చేపట్టారు. ఈ ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన పదవ రోజు పెద్ద షరియత్ కార్యక్రమాన్ని కొండవీడు గ్రామంలో ఆదివారం నిర్వహించనున్నారు.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో ఆరవసారి గోల్డ్‌మెడల్

నరసరావుపేట రూరల్: ఆటో మొబైల్ ఇంజనీరింగ్ విభాగంలో ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల మరో సారి సత్తా చాటింది. 6వ సారి జేఎన్‌టీయూకె నుంచి ఆటోమొబైల్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. ఈనెల 4వ తేదీన నిర్వహించిన జేఎన్‌టీయూ కాకినాడ 11వ స్నాతకోత్సవంలో కళాశాలకు చెందిన విద్యార్థి ఈర్ల ఉషశ్రీ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని ఉషశ్రీతో పాటు ఆమె తల్లిదండ్రులు రామసుబ్బయ్య, రమాదేవిలను కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో 8.31 సీజీపీఏతో ఉషశ్రీ గోల్డ్‌మెడల్ సాధించినట్టు కళాశాల చైర్మన్ షేక్ మీరావలి తెలిపారు. విద్యార్థినికి రూ.10 వేలు నగదు పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి షేక్ కరీం మొహిద్దీన్, ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా, ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● శభాష్.. అజీజ్..



ఏఎంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి షేక్ అజీజ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జున్ తెలిపారు. జెఎన్‌టీయూ కాకినాడలో నిర్వహించిన స్నాతకోత్సవంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ సి.హెచ్. శివరామకృష్ణ ప్రసాద్ నుంచి గోల్డ్‌మెడల్ అందుకున్నట్టు వివరించారు. కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి గోల్డ్‌మెడల్ సాధించిన అజీజ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జున్, డిప్లోమా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి వీవీబీ చారి, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ఎ.మాధవరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

–నరసరావుపేట రూరల్

● ఉచ్చు వేసి.. బంధించి!

నూజెండ్లలో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమం శనివారం చేపట్టారు. ఇటీవల గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటం, ఇవి కరవటంతో చిన్నారులు, పెద్దలు గాయాల బారిన పడుతున్నారు. రాత్రుళ్ళు ద్విచక్ర వాహనాలపై వెళ్ళే వారి వెంట పడి గాయపరుస్తున్నాయి. సమస్యను గ్రామస్తులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావటంతో ఈ కార్యక్రమం చేపట్టామని సర్పంచ్ వీర్ల వెంకటస్వామి తెలిపారు. ఇప్పటి వరకూ 70 కుక్కలను పట్టుకోవటం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు కుక్కల వేట కొనసాగుతుందన్నారు. పట్టుకున్న కుక్కలను అడవిలో వదిలి వేయటం జరుగుతుందని తెలిపారు.

–నూజెండ్ల



● భద్రమేనా?



తిరుమల కాటన్ ఆగ్రో, కాటన్ ప్రొడక్ట్స్ మిల్లును జిల్లా పౌరసరఫరా అధికారి ఎంవీ ప్రసాద్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. మిల్లు యాజమాన్యం గత ఆరు నెలల కిందట తమ రెన్యువల్ దరఖాస్తును జిల్లా అధికారులకు సమర్పించడంతో, సంబంధిత ప్రక్రియలపై ప్రామాణిక తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించామని, ఫైర్, బాయిలర్, పొల్యూషన్ తదితర విభాగాల అనుమతులకు అనుగుణంగా మిల్లు నడుస్తున్నదా లేదా అన్నది పరిశీలనల ఉద్దేశమని వారు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి విచారణకు సంబంధించిన నివేదికను జిల్లా జేసికు సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో యడ్లపాడు డీటీ, ఇన్‌చార్జ్ సీఎస్‌డీటీ ఎస్ అనురాధ అధికారులు పాల్గొన్నారు.

–యడ్లపాడు

విద్యుత్ స్మార్టు మీటర్లు ఏర్పాటు రద్దు చేయాలి

- ప్రజలపై విద్యుత్ భారం తగదు
- నినదించిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు
- విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన



విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియచేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

నరసరావుపేట: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతోందని, ఇప్పటికే నాలుగుసార్లు విద్యుత్ చార్జీలు పెంచిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పేర్కొన్నారు.. శనివారం పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బరంపేటలోని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల అమలు, అదానీ ఒప్పందాలను వెనక్కు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట ఇప్పటికే రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపారన్నారు. గృహ వినియోగదారులపై బలవంతంగా స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఈ విద్యుత్ చార్జీల పెంపును, స్మార్ట్ మీటర్ల అమలను తీవ్రంగా వ్యతిరేకించారని, అవసరమైతే వాటిని పగలగొట్టాలని కూడా అన్నారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం సీఎం అయిన చంద్రబాబు ఏడాదిలోనే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ పెనుభారాలపై అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ నిరసనల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, ఏరియా కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, నాయకులు చిట్యాల శ్రీనివాస రెడ్డి ప్రసాదు అబ్రహం, కోటి, విజయ పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలి

చిలకలూరిపేట: పేదలపై భారం మోపే విద్యుత్ చార్జీల పెంపు, విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు కోరారు. సీపీఐ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీల పెంపుకు నిరసిస్తూ పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే స్మార్ట్ మీటర్లను చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని ఆరోపించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టుపై దేశ వ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిత కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటికీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి ప్రజలపై భారం మోపేందుకు, పెరిగిన విద్యుత్ చార్జీలను ప్రజలంతా గమనించి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ రాజమోహనరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్‌జి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, చెరుకుపల్లి నిర్మల పాల్గొన్నారు.

రావూరి భరద్వాజ జయంతి వేడుకలు



పుస్తకాన్ని ఆవిష్కరించిన వక్తలు

చిలకలూరిపేటటౌన్: పట్టణంలోని శాఖా గ్రంథాలయం శనివారం జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ జయంతి వేడుకలకు వేదికైంది. జనవిజ్ఞాన వేదిక, లాలూ దాదాసాహెబ్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విశపు బాలసుబ్రమణ్యం రాసిన, జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన 'ప్రజా సైన్స్ ఉద్యమం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుత రావూరి భరద్వాజ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనవిజ్ఞాన వేదిక ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ రావూరి భరద్వాజ జీవితంలోని ప్రధాన ఘట్టాలను వివరించారు. ఆరో తరగతి చదువుతూ ఇంటి నుంచి పారిపోయిన ఒక సామాన్యుడు, సాహిత్య రంగంలో అత్యున్నత పురస్కారమైన జ్ఞానపీఠ అవార్డును ఎలా సాధించారో ఆయన వివరించారు. కృషి, పట్టుదల ఉంటే ఎవరైనా ఏదైనా సాధించవచ్చనడానికి రావూరి భరద్వాజకు మించిన ఉదాహరణ మరొకటి లేదన్నారు. ఆయన రచించిన 'పాకుడు రాళ్ళు' నవల సమాజంలో ఎంతో మంది యువతుల జీవితాలను నాశనం కాకుండా కాపాడిందని బుజ్జిబాబు కొనియాడారు. కార్యక్రమంలో లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, ఆర్యవైశ్య కల్యాణమండపం ప్రధాన కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు, ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి డి.వీర్రాజు, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



శంకుస్థాపన నిర్వహిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట: ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి అన్నిరకాలుగా కృషి చేస్తామని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. 100 పడకల ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ, ఎమ్మెల్యేలు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి ప్రహరీ, ముఖ్యమైన పరికరాల కొనుగోలు, షెడ్ల నిర్మాణానికి రూ. 10 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. మూడు నియోజకవర్గాలకు కీలకంగా ఉన్న 100 పడకల ప్రభుత్వాసుపత్రిని కాలక్రమంలో 300 పడకలకు పెంచి వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మండల కమిటీలు ఇవే



నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గంలోని వినుకొండ మున్సిపాల్టీ, వినుకొండ మండలం, బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం మండలాల పార్టీ కార్యవర్గాలను నియ మిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు...

వినుకొండ మున్సిపల్ పార్టీ కమిటీ ఇదే

ఉపాధ్యక్షులుగా ఎంఎస్‌కే బాబు, మురికిపూడి జయరాజు, ప్రధాన కార్యదర్శులుగా షేక్ కరిముల్లా, యరం రామిరెడ్డి, బత్తుల నాగబ్రహ్మం, కోలా కోటేశ్వరరావు, కార్యదర్శులుగా షేక్ బండ బాష, కాకుమాను రామారావు, మట్టి బాలవెంకయ్య, కిన్నెర కల్యాణ్, కిష్టం కొండలు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా బేతం దేవానంద, బాణావత్ బాబూనాయక్, గుర్రం వెంకటేశ్వర్లు, సోము నాగార్జున రెడ్డి, మండేపల్లి లక్ష్మినారాయణ, బండారు అంకమ్మరావు, షేక్ కాలేషా, చల్లా కొండలు, ఉల్లగుల హరిప్రసాదు, షేక్ మౌలాలి, పార్లెళ్ల గంగాధర్, షేక్ ఖలీల్, మన్నెం ప్రవీణ్‌కుమార్, షేక్ బండమస్తాన్ వలి, భవనాశి వీరాంజనేయులు, గోకనకొండ దాస్ కుమార్, యక్కల శ్రీనివాసరావు, షేక్ సర్దార్ నియమితులయ్యారు.

బొల్లాపల్లి మండల పార్టీ కమిటీ ఇదే

ఉపాధ్యక్షులుగా షేక్ కాశీంవలి, గంధం భాస్కర రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పులిచర్ల వెంకటనారాయణరెడ్డి, బైలడుగు నాగరాజు, వాకుడావత్ భాస్కరనాయక్, మేడికొండ ప్రసాదరావు, కార్యదర్శులుగా రాయభారం ఇసాకు, పెద్దారపు వెంకటేశ్వర్లు, లాగా చంద్రయ్య, శనసాల బ్రహ్మం, భూక్యా కృష్ణానాయక్ నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కస్తల అంజయ్య, రాంపాటి వెంకటేశ్వర్లు, తూమాటి పేరయ్య, కొండారెడ్డి శాంతయ్య, రమావత్ కృష్ణనాయక్, బాణావత్ ఏసునాయక్, కోటగిరి వీరయ్య, షికా పెదరోశయ్య, వీరసు అనిల్, ఓంగోలు ముసలయ్య, కోసూరి గురుమూర్తి, పోలేపల్లి యేసోబు, మేరాజోతు రాములానాయక్, మాదాసు చాగంటి, మాదాసు హైజాక్, ముడావత్ లక్ష్మానాయక్, మోరబోయిన వీరమల్లయ్య, మీనిగ భీష్మ, నేలపట్ల మహేష్‌బాబు, రామావత్ వలినాయక్ నియమితులయ్యారు.

ఈపూరు మండల పార్టీ కమిటీ ఇదే

ఉపాధ్యక్షులుగా నలబోతుల భాస్కరరావు, చెన్నంశెట్టి కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా మందపాటి కోటే శ్వరరావు, చిందుకూరి కోటేశ్వరరావు, ఆవుల ఏడుకొండలు, బయ్యరపు వెంకయ్య, కార్యదర్శులుగా కూరాకుల వెంకటరావు, గోరంట్ల సురేష్, చింతకాయల వెంకటేశ్వర్లు, బాణావత్ రవినాయక్, కాసరగడ్డ అంజయ్య నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా గంజనబోయిన గణపతి, శాఖమూరి హనుమంతరావు, గంగిరేగుల వెంకటరావు, తాడపనేని కాశీంబాబు, బాణావత్ కొండనాయక్, చామల రాజమోహనరెడ్డి, యర్రబోతుల శ్రీనివాసరెడ్డి, సన్నెబోయిన బాబ్జి, మార్త చిరంజీవి, అంగజాల చినసైదులు, గుర్రం వీరాంజనేయులు, మూలే పెద్దిరెడ్డి, కంచర్ల నాగేశ్వరరావు, రుంజుల డేవిడ్, యక్కపాటి కోటేశ్వరరావు, భూక్యా కృష్ణానాయక్, గాలి గోవిందు, సూరా బ్రహ్మారెడ్డి నియమితులయ్యారు.

వినుకొండ మండల పార్టీ కమిటీ

ఉపాధ్యక్షులుగా నక్కా వెంకటేశ్వరరెడ్డి, చాగంటి యోగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులుగా పోగుల రాంబాబు, కొమ్మతోటి సుధాకర్, వెన్నా సుబ్బారెడ్డి, యలగాల బ్రహ్మయ్య, కార్యదర్శులుగా మారిశెట్టి పెదవెంకయ్య, నంబుల ఆదినారాయణ, చల్లా యోగేశ్వరరావు, నంబూరి శ్రీనివాస రెడ్డి, నంబూరి పెద్దిరెడ్డి నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా కలపకూరి రవి కుమార్, వెర్ల బసవయ్య, బొబ్బా శివారెడ్డి, నక్కా కోటిరెడ్డి, వెన్నా చంద్రశేఖరరెడ్డి, గండికోట చెన్న కేశవులు, కొల్లి చిన్నసుబ్బారావు, వీర్ల పెదచంద్రం, కొలకాని బాలఆంజనేయులు, మెరుగు శ్రీనివాసరెడ్డి, గుమ్మా శ్రీను, రాసపుత్ర బాలాజీసింగ్, మదగాని మోహన్, గొల్లా చిట్టెయ్య, అల్లకుంట పెదవెంకటేశ్వర్లు, కొట్టె వెంకటరావు, యంద్రపల్లి పెద్దయ్య, చింతా పేరిరెడ్డి నియమితులయ్యారు.

నరసరావుపేట మండల పార్టీ కమిటీ

అధ్యక్షులుగా తన్నీరు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా టి.రామాంజనేయులు, టి.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా తిరువూరి యర్రయ్య, పొన్నపాటి విజయకృష్ణారెడ్డి, చిన్నపరెడ్డి శివారెడ్డి, కార్యదర్శులుగా కామిరెడ్డి నాగిరెడ్డి, యన్నం రాధాకృష్ణారెడ్డి, జొన్నలగడ్డ అచ్చి బాబు, ఆర్.నాగేశ్వరరావు, జంగా లోకయ్య నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా గార్లపాటి అంజయ్య, చింతా రాంబాబు, అంగిరేకుల రోశయ్య, మోరా సాంబిరెడ్డి, కె.చెంచయ్య, మాదినేని వాసు, చిన్నఖాజా నాయబ్, భవనం సుధాకరరెడ్డి, యంపరాల వెంకటేశ్వర్లు, పి.సుబ్బారావు, పాలూరి శ్రీను, ఉయ్యాల వెంకట మల్లికార్జునరావు, ఉన్నం డేవిడ్, కొణతం రామకోటేశ్వరరావు, కంబాల శ్రీనివాసరావు నియమితులయ్యారు.

శావల్యాపురం మండల పార్టీ కమిటీ ఇదే

ఉపాధ్యక్షులుగా తిరువీధుల రమణారావు, పొట్టిపత్తి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా ఊట్ల సుబ్బారావు, పారా వీరాంజనేయులు, బూదల వీరాంజనేయులు, ఐతం పాపయ్య, కార్యదర్శులుగా బొల్లా వెంకట సాంబశివరావు, తిరువీధుల శ్రీనివాసరావు, ముంద్రు ప్రభుకుమార్, కందుకూరి సామ్రాట్, అబ్బూరి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా నారా చిన్నగాలి రెడ్డి, కావూరి చినవెంకటనారాయణ, చింతా పేరయ్య, చింతల వెంకటేశ్వర్లు, ఆవుల సుబ్బయ్య, కొణతం ఎరుకుల రెడ్డి, దావులూరి కోటేశ్వరరావు, పోట్లూరు వెంకటరెడ్డి, పోట్ల శ్రీనివాసరావు, దావులూరి భాస్కరరావు, అంగలకుర్తి రమేష్, ఎర్రా గొర్ల నాగేశ్వరరావు, యేసుపోగు బాబూరావు, ఆరెల్ల కోటేశ్వరరావు, మల్లా పరపు బాబూరావు, ముంద్రు పుల్లారావు, తాళ్లూరి శేషయ్య, పైదాల రామాంజనేయులు నియమితులయ్యారు.

రొంపిచర్ల మండల పార్టీ కమిటీ

నరసరావుపేట: అధ్యక్షులుగా కురుగుంట్ల శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులుగా పానుగోటి వెంకటరావు, కె.మస్తానయ్య, ప్రధాన కార్యదర్శులుగా బత్తుల రామకృష్ణ, పొలిమేర వెంకటరెడ్డి, షేక్ సైదా, కార్యదర్శులుగా మానుకొండ వాసుదేవరెడ్డి, బీరం భాస్కరరెడ్డి, గాడిపర్తి సీతయ్య, ఎగుటూరి రంగారెడ్డి, కల్లి వెంకటరెడ్డి మియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా కొంద్రముట్ల శేషయ్య, చల్లా వెంకటరామయ్య, గాజుల మాణిక్యం, కల్లం శివారెడ్డి, చింతగుంట శ్రీనివాసరెడ్డి, పోతుమంచి రామకృష్ణ, హంసావత్ నరసింహనాయక్, రాజనాల నాగిరెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు, గొట్టిపాటి శ్రీనివాసరావు, మేడబలిమి సూరి, బొబ్బిలి కోటిరెడ్డి, కామినేని ఆదెయ్య, ఉన్నం శ్రీనివాస, కలింగి కోటయ్య నియమితులయ్యారు.

నేడు ఉచితంగా రేబిస్ టీకాలు

చిలకలూరిపేట: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పురుషోత్తమపట్నంలోని ప్రభుత్వ పశువైద్య శాలలో ఆదివారం రేబిస్ వ్యాధి సోకకుండా యాంటి రేబిస్ టీకాలు ఉచితంగా వేస్తామని ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీనివాస రావు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉచితంగా టీకాలు వేయబడతాయన్నారు. కుక్కల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

7 నుంచి ఉచిత యోగ శిక్షణ

నరసరావుపేట రూరల్: శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ నుంచి 7వ ఉచిత యోగ శిక్షణా శిబిరం రావిపాడు రోడ్డులోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు బోధక యోగాచార్యులు జల్లి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు 28 రోజుల పాటు ఉచిత శిక్షణ జరుగుతుందని తెలిపారు. 42 ఆసనాలు, ధ్యానం, సూర్య నమస్కారాలు, ఆహార నియమాలు, 60 రకాల రోగాలకు ఎలాంటి మందులు వాడకుండా తగ్గించుకోవడంపై శిక్షణ ఇస్తారని వివరించారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

రొంపిచర్ల: మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం, సంతగుడిపాడు, రొంపిచర్ల, సుబ్బయ్యపాలెం, బుచ్చిబాపన్నపాలెం గ్రామాల్లోని సొసైటీ కార్యాలయాల్లో 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సొసైటీల పర్సన్ ఇన్‌చార్జ్‌లు సహకార జెండాలను ఎగురవేశారు. సహకారసంఘాల నుండి రైతులకు మరిన్ని సేవలు అందించాలని, పరపతి వ్యాపారంతో పాటు పరపతేతర వ్యాపారాలను చేపట్టాలని కోరారు. అలాగే రైతులకు అన్ని రకాల సేవలు అందించాలన్నారు. విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమంలో సంఘ పీఐసీ మహేష్ కుమార్, సంఘ సీఈవో ఎన్. లక్ష్మీరెడ్డి, సిబ్బంది ఎస్. వీరారెడ్డి, వై. లక్ష్మారెడ్డి పలువురు, రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పునర్ వైభవానికి కృషిచేయాలి

నరసరావుపేట: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ పునర్ వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఇటీవలనే నియమితులైన డాక్టర్ గోపిరెడ్డికి అభినందన వెల్లువ కొనసాగుతుంది. శనివారం పార్టీ కార్యాలయంలో ఉన్న ఆయనకు నియోజకవర్గంలోని పలు గ్రామాలు, పట్టణంలోని పలు వార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు తండోపతండాలుగా తరలివచ్చి ఆయనకు శాలువాలు కప్పి పూలదండలు వేసి అభినందనలు తెలియచేశారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ వాగ్దానాల అమలుకు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

ఘనంగా నల్లపాటి అంత్యక్రియలు



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ నల్లపాటి శివరామ చంద్రశేఖర్‌రావు భౌతికకాయానికి శనివారం ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. అనారోగ్యంతో ఆయన శుక్రవారం మృతిచెందిన విషయం విదితమే. గుంటూరురోడ్డులోని స్వగృహంలో ఉన్న ఆయన భౌతిక కాయాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మాజీ హోం మినిష్టర్ వసంత నాగేశ్వరరావు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు టీడీపీ, వైఎస్సార్ సీపీ, జనసేన, బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, పట్టణ ప్రముఖులు, విద్యాసంస్థల అధిపతులు, పీడీఎం నాయకులు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.